విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 15, డిసెంబర్ 2023

వైసీపీ ప్రభుత్వంలో దళితులు తమ ఉనికిని కోల్పోతున్నారు
టీడీపీ నంద్యాల ఇన్‌చార్జ్ ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల : తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో దళితుల పంతం వైసీపీ అంతం అనే నినాదంతో జిల్లా టీడీపీ కా ర్యాలయంలో దళిత శంఖా రావం సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎస్సీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భం గా నంద్యాల టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మాజీ సీ ఎం చంద్రబాబు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా దళితులకు సం క్షేమ పధకాలను అందించారని, నా ఎస్సీలు, నాఎస్టీలు, దళిత బిడ్డ లకు మేనమామనంటూ ఓట్లు దండుకున్న జగన్ అధికారంలోకి వచ్చాక దళి తులను అన్ని విధాలుగా అణగదొక్కుతున్నారని, జగన్ తీరుపై పార్టీలోని దళిత నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాడులు, అరాచకాలు, అకృత్యాలు, అత్యాచారాలకు అడ్డుకట్ట వేయాలంటే వచ్చే ఎన్నికల సంగ్రామంలో దళితులందరూ ఐక్యమత్యంగా చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, పాణ్యం నియోజకవర్గం ఇంచార్జ్ గౌరు చరిత రెడ్డి, ఎస్సి విభాగం అధికార ప్రతినిధులు గంధం శ్రీనివాసులు, మద్దికెర కైలాస్, బుడగ జంగల నాయకుడు తాటికొండ బుగ్గరాముడు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

శ్రీశైలం సీటుపై టీడీపీలో ఉత్కంఠ
టిక్కెట్ కోసం ఏరాసు ప్రయత్నాలు - అయోమయంలో కార్యకర్తలు

విశాలాంధ్ర-వెలుగోడు : ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. శ్రీశైల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీఇన్‌చార్జిగా ప్రస్తుతం, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి కొన సాగుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గం మొత్తం తిరిగి మొదటి విడత ప్రచారం ముగించారు. తనకే టీడీపీ అధిష్టానం టిక్కెట్ ఇస్తుందని ప్రచారం చేశారు. కానీ మాజీమంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి టీడీపీ జాతీయ అధ్య క్షుడు చంద్రబాబును బుధవారం కలిసి అవకాశం ఇస్తే శ్రీశైలం ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని తెలిపారు. ఇరువు రు టిక్కెట్ కోసం అధిష్టానం పెద్దలతో లాబీయింగ్ చేస్తున్నారు. అధిష్టానం పెద్దలు మాత్రం సర్వేల ఆధా రంగా టిక్కెట్లు కేటాయిస్తామని చెబుతున్నారు. టిక్కెట్ వస్తుందో, రాదోనన్న కంగారు పడుతున్నారు. పార్టీ అధి కారం కోల్పోయిన తర్వాత ఓడిన అభ్యర్థులనే ఇంఛార్జి లుగా కొనసాగిస్తున్నారు. కొందరు ఆశావహులు టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. టిక్కెట్ మీకే ఇస్తామని అని ఎవరికి ఖరారు చేయలేదు. ఇంఛార్జి లు పార్టీ ఇచ్చిన ప్రతి పిలు పును జయప్రదం చేస్తున్నారు. శ్రీశైలంలో లోకేష్ యువగళం పాదయాత్రను, పార్టీ పెద్దల కార్యక్రమాల ను కూడా దిగ్విజయంగా పూర్తి చేశారు. ఓటర్ వెరిఫికేషన్, బూతు, గ్రామ, మండల కమిటీలు పూర్తి చేశారు కూడా. టిక్కెట్ కూడా తమకే వస్తుందని ధీమాతో, ఆ దిశగా పనులు చేసుకుంటూ ముందుకు పోతున్నారు. ఇంచార్జి బుడ్డా రాజశేఖరరెడ్డి ఒక పక్క పనులు చేసుకుంటూ పోతుంటే, ఆశా వ హులు ఏరాసు ప్రతాపరెడ్డి ,మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అహమ్మద్ హుసేన్ టిక్కెట్ కోసం జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. టిక్కెట్ ఎవరికి ఇస్తే విజయం సాధించడానికి అవకాశాలు ఉన్నాయో అనే అంశంపై అధిష్టానం పలుదఫాలుగా సర్వేలు చేయించినట్లు తెలు స్తోంది. సర్వేల ఆధారంగా నే టిక్కెట్లు కేటాయిస్తామని అధిష్టానం చెబుతోంది ఈ సారి.

కరువు మండలాలలో సహాయక చర్యలు చేపట్టాలి - సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్రంలో తుఫాను, కరువు నష్టా లను జాతీయ విపత్తులుగా పరిగణించాలని, జిల్లా పరిధి లోని డోన్, ప్యాపిలి, కొలిమిగుండ్ల సంజామల, నందికొట్కూ రు, జూపాడుబంగ్లాలతో పాటు గుర్తించిన మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి రైతు సంఘం కో -కన్వీనర్ సోమన్న అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబాఫక్రుద్దీన్, డీఎస్పిఎస్‌జిల్లా కార్య దర్శి ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్య దర్శి నరసింహులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాము డు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికా రి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సామేలు, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సుబ్బ య్య, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు డి.గోకారి, ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య జిల్లాసహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, ఇన్సాఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జిలాని భాష, సీపీఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంజగన్ రైతులను ఆదు కోవడంలో పూర్తిగా వైఫల్యం చెందుతూ కేవలం గుడారం లో వచ్చిన రైతులను మాత్రమే పరమార్శించారని, ప్రజలకు నవరత్నాల పేరుతో బటన్ నొక్కుతూ మోసం చేయడం సరై నది కాదని, ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు, రైతులను సహకారం అం దించి ఆదుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో 29 మండలా ల్లో 16 మండలాలు వర్షాలు రాక పంటలు చేతికి అందక రైతుల ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చినా వ్యవసాయాధి కారులు తూతూ మంత్రంగా 6 మండలాలు మాత్రమే కరు వు మండలాలు ప్రకటించడం దుర్మార్గమ న్నారు. ఏపీ రైతు సంఘం నాయకులు పాములేటి, నారాయణ సుబ్బరాయు డు, గోవిందు, సీపీఐ నాయకులు మదిలేటి, బండి శ్రీనివాసులు, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- వేతనం పెంచేంతవరకు సమ్మె విరమించం
- మద్దతు తెలిపిన సీపీఐ,ఏఐటీయూసీ, టీడీపీ, సీపీఎం
- చాగలమర్రిలో గడ్డితింటూ.. మోకాళ్లపై నిలబడి
- వినూత్న రీతిలో నిరసన చేపట్టిన అంగన్వాడీలు

పాణ్యం :మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత

మిడుతూరు : అంగన్వాడీలకు మద్దతుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్‌బాబు

రుద్రవరం : మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు భాస్కర్

కొత్తపల్లి : మాట్లాడుతున్న టీడీపీ మండల కన్వీనర్

వెలుగోడు: మద్దతు తెలుపుతున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పాణ్యం : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని పాణ్యం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. రెండు రోజు లుగా పాణ్యం మండల కేంద్రంలో సీఐటీయూ మండల కార్య దర్శి భాస్కర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి హ్యాండ్ హెల్పర్స్ యూనియన్ కొన్ని రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు టీడీపీ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మె ల్యే గౌరు చరిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల సమ స్యలు పరిష్కారం చేస్తానని వారి యొక్క వేతనాలు పెంచు తానని చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయాలని కోరుతూ వా రు అనేక రూపాలలో ఆందోళనలు చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణమ్మన్నారు. రాష్ట్ర వ్యాప్తం గా ఈనెల 12 నుంచి నిరవధిక సమ్మెను ఉధృతం చేస్తు న్నామన్నారు. చాలీచాలని జీతాలతో పెరిగిన నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నా యని ఒకవక్క నిత్యవసర, గ్యాస్, విద్యుత్ బిల్లులు తదితర ధరలు పెరిగిపోయాయ న్నారు. సమాన పనికి సమాన వేతనం 26వేలకు పెంపు, ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించా లని, 2017 నుంచి ఉన్న బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. అంగ న్వాడి హ్యాండ్ హెల్పర్స్ యూనియన్ న్యాయ మైన 14 రకాల డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో ఒక మూడు నెలలు ఓపిక పడితే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మీ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు %ఫీుజ% రంగ రమేష్,లాయర్ బాబు, బీటెక్ పుల్లారెడ్డి, కుమార్ రెడ్డి హనుమంతు,సునీల్, రమణమూర్తి,విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు, ప్రతాప్, వనం వెంకటాద్రి, అటో యూనియన్ నాయకుడు నాగరాజు అం గన్వాడి యూనియన్ నాయకులు వెంకటమ్మ, శ్యామలమ్మ, మరియమ్మ, ప్రభావతమ్మ,అనసూయ ఆదిలక్ష్మి, మండలం గ్రామాల అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

డోన్ : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్‌కి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఆర్.సుగుణమ్మ, కో-కన్వీనర్ జులేఖ, ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గం కార్యదర్శి అబ్బా స్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట గురువారం మూడోరోజు నిరవధిక సమ్మెలో భాగం గా మోకాళ్లపై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం అంగన్వాడి టీచర్లను ఆయాలను అనేక యాప్స్ ద్వా రా ఇబ్బందుల గురి చేస్తూ మానసిక ఇబ్బందుల గురి చేస్తు న్నాన్నారు. ప్రధానంగా కనీస వేతనం పెంచకుండా పెట్టి చాకిరి చేపించుకోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశా రు. న్యాయమైన వేతనం రూ.26వేలు ఇచ్చేంత వరకు పోరా టం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఎఫ్ ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈదీక్షకు సీపీఐ, టీడీపీలు మద్దతు తెలిపాయి. సీపీఐ మండల సహాయ కార్య దర్శులు వరదరాజులు, హుస్సేన్ పీరా, టీడీపీ డోన్ నియో జకవర్గ ఇన్ చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, టీడీపీ కార్యదర్శి వలసల రామకృష్ణ తదితరులు మద్దతు పలికారు.

రుద్రవరం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మె గురువారంతో మూడో రోజుకు చేరుకుంది. స్థానిక తహసీ ల్దార్ కార్యాలయ ఆవరణంలో మోకాళ్లపై నిల్చుని సమ్మె నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్, సీపీ ఐ నాయకులు సమ్మెలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని పాదయాత్ర లో మాట ఇచ్చి నేడు మాట మరచి అంగన్వాడీల పని భా రం పెంచుతూ వారిని అణగదొక్కడం నీచమన్నారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరిం చాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. బిబి, మనోజా, తిరుపాలమ్మ పాల్గొన్నారు.

మిడుతూరు : అంగన్వాడీ కార్మికులకు న్యాయమైన వేతనాలు అందే వరకు ఈ సమ్మె కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారని తక్షణమే కనీస వేతనం అమలు చేసి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యూటీ చెల్లించాలని ఎన్ని నిర్బంధాలు పెట్టిన సమ్మె కొనసాగుతుందని చర్చలు చేయ కుండా బెదిరింపులకు పాల్పడితే కార్మికులు ఉద్యమాన్ని ఉధృతం చేస్తారని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు, వ్యా.కా.స. జిల్లా నాయకులు పక్కీర్‌సాహెబ్‌లు హెచ్చరించారు. గురువారం స్థానిక మండల కేంద్రమైన మిడుతూరులో మిడుతూరు కడుమూరు సెక్టార్ల అంగన్వాడి కార్మికుల మూడో రోజు సమ్మె లక్ష్మీకుమారి, సువర్ణల అధ్యక్షతన జరిగింది. ఎన్ని బెదిరింపులకు పాల్పడిన దౌర్జ న్యం చేసిన సమ్మె కొనసాగుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు ఓబులేష్, వెంకట శివుడు, యూనియన్ నాయకులు పుణ్యవతి, కమలమ్మ, నాగేశ్వరామ్మ,సుబ్బమ్మ భాగ్యమ్మ,కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసీ, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో గురు వారం తహసీల్దార్ కార్యాలయం అవరణంలో అంగన్ వాడీలు చేపట్టిన సమ్మె గురువారంతో మూడో రోజు చేరు కుంది. ఈ సమ్మె అంగన్వాడి యూనియన్ జిల్లా నాయ కులు వెంకట లక్ష్మమ్మ, సరస్వతి అధ్యక్షతన నిర్వహిం చారు. కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు శివ నాగ లక్ష్మి ,దేవి, అరుణ, పుల్లమ్మ, సరస్వతి, మంజుల,మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాల టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

కొత్తపల్లి : అంగన్వాడీల న్యాయపరమైన సమస్యలు పరిష్క రించాలని టీడీపీ మండల కన్వీనర్ నారపురెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు అంగన్వాడీల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన అంగన్వాడీల సమ్మెకు టీడీపీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, గౌరు వెంకట రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు గురువారం మద్దతు తెలిపారు. మాజీ మండల కన్వీనర్లు చంద్రశేఖర్ రెడ్డి, జెడ్ వెంకట్ రెడ్డి, స్వామి రెడ్డి, నాగేశ్వర రావు యాదవ్, కొత్తపల్లి మోహన్, మండల నాయకులు రాధాకృష్ణారెడ్డి, రామసుబ్బయ్య, మాదుగుల లింగన్న, వెంకటస్వామి, పరమేశ్వర్ రెడ్డి, మారెన్న, శేఖర్, వెంకటేశు, షమీవుల్లా, నాగార్జున గౌడ్ పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: అంగన్వాడి కార్యకర్తలు, ఆయాల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం వారి స్థానంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడం సిగ్గుచేటని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ప్రజా సంఘాల నాయకులు సుధాకర్,దావీద్,బీసీవై పార్టీ నాయకురాలు సుగుణమ్మ తదితరులు సమ్మెకు మద్దతుగా హాజరయ్యారు. అంగన్వాడి మండల నాయకులు పద్మావతి,త్రివేణి, శ్రీదేవి,ప్రభావతి, భాగ్యలక్ష్మి,మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక కేరళ ఆస్పత్రి ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. గురువారం ఏఐటీయూసీ నాయకురాలు చంద్రకళ, వహీదా, ఇందుమతి,సీఐటీయూ నాయకురాలు పద్మావతి, వసంత, నాగమణిల ఆధ్వర్యంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు మోకాళ్లపై నిలబడి, గడ్డితింటూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ దీక్షలకు తెలుగుదేశం పార్టీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు తమ మద్దతును సంఘీభావాన్ని తెలిపాయి. కార్యక్రమంలో మండలం లోని అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.

వెలుగోడు : అంగన్వాడీలు మరియు హెల్పర్లు తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా తమ డిమాండ్లను పరిష్కరించాలని మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. కెవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామదాసు, వెలుగోడు సీఐటీయూ మండల అధ్యక్షులు వి నాగమోహన్, మండల అంగన్వాడి నాయకురాలు భాగ్యలక్ష్మి, అనిత పాల్గొన్నారు.

డోన్ : అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ)

చాగలమర్రి : మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

కొలిమిగుండ్ల: మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

కోవెలకుంట్ల: తహశీల్దార్ ఆవరణంలో అంగన్వాడీల బైటాయింపు

కరువు మండలాలు ప్రకటించి సహాయక చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-బేతంచెర్ల : జిల్లాలోని డోన్, ప్యాపిలి, నంది కొ ట్కూరు, జూపాడుబంగ్లా, కొలిమిగుండ్ల, సంజామల మండలా లను కరువు మండలాలుగా ప్రకటించి,కరువు సహాయక చర్య లు చేపట్టి,వలసలను నివారించాలని జిల్లా సీపీఐ కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో కరువు పరిస్థితులను అంచనా వేసేందుకు మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి వచ్చిన కరువు బృంద సభ్యులైన నీతి ఆయోగ్ రీసెర్చ్ అధికారి అనురాధ భట్నా,జల శక్తి మంత్రిత్వ శాఖ,తాగు నీరు, పారిశుధ్యం విభాగం సహాయ సలహాదారు సంతోష్,డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అండర్ సెక్రటరీ సంగీత్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజిల్లాలో 29 మండలాలు వున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం ఆరుమండలాలను కరువు మండ లాలుగా ప్రకటించినప్పటికి,కేవలం వర్షం మీదనే ఆధారపడి నిత్యం కరువు ప్రాంతం అయిన డోన్, ప్యాపిలి మండలాలతో పాటు ఖరీఫ్ సీజన్లో అతి తక్కువ వర్షపాతం నమోదు అయిన నందికొట్కూరు, జూపాడుబంగ్లా, కొలిమిగుండ్ల, సంజామల మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులకు ఎకరాకు రూ. 30 వేలు చెల్లించే విధంగా చర్యలు తీసుకొని, రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో వర్షపాతం తక్కువ వుండటం వల్ల రైతులకు పంట పెట్టుబడి కూడా చేతికి రాలేదని, ఇప్పటికే గ్రామాలలో రైతు లు, రైతు కూలీలు ఇతర సుధూర ప్రాంతాలకు వలస వెళ్లి పోతున్నారని,రైతులకున్న ఎద్దులను, పశువులను కబేలాలకు కట్టబెట్టి,ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని,కావున నంద్యాల జిల్లాలో డోన్,ప్యాపిలి,నందికొట్కూరు, జూపాడుబంగ్లా, కొలి మిగుండ్ల, సంజామల మండలాలను ప్రకటించి తక్షణం కరు వు సహాయక చర్యలు చేపట్టాలని, ప్రతిగ్రామానికి తాగు,సాగు నీరు అందించి ప్రభుత్వం సాయం అందేగా చర్యలు తీసు కోవాలన్నారు. 2018 సంవత్సరం ఇన్పుట్ సబ్సిడి నిధులను విడుదలచేసి రైతుల ఖాతాల్లో జయ చేయాలని కోరారు. కరు వు మండలాలలో వలసల నివారణకు ఉపాధి హామీ నిధుల కింద 200 వందల రోజుల పని దినాలను కల్పించి ఖచ్చితం గా కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధిహామీ విషయం లో ప్రకటనకే పరిమితమౌతుంది తప్పితే,సంబంధిత అధికా రులు ఎక్కడా అమలు చేయడం లేదని,వీటిని కచ్చితంగా అమ లు చేసేందుకు అధికారులపై చర్యలు తీసుకోవాలని, జిల్లాలో కరువు కారణంగా విద్యార్థుల ఫీజులన్నింటిని మాఫి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కరువు బృంద సభ్యుల వెంట డిఆర్వో పుల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహార్ రావు, నంద్యాల ఏడిఏ అశోక్ వర్ధన్ రెడ్డ్,తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, మం డల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్, తదితరులు ఉన్నా రు. కరువు బృందం సభ్యులకు వినతిపత్రం అందజేసిన వారి లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా వర్గ సభ్యులు సుంకయ్య, రాధా కృష్ణ, రైతు సంఘం జిల్లా కన్వీనర్ నారాయణ, సోమన్న, సంజీవులు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి శివయ్య, ప్రభాకర్, సుబ్బారెడ్డి, సామేలు,సూర్య ప్రతాప్,, ఉదయ్, తిరుమలేష్,, శ్రీకర్, ఎల్ల కృష్ణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

తేనెలూరించే లాభాలు - ఏటా రూ.5 లక్షల ఆదాయం

విశాలాంధ్ర -చాగలమర్రి : చాగలమర్రికి చెం దిన రైతు అన్వర్ బాషా అందరు రైతుల్లా కాకుండా భిన్నంగా ఆలోచించి తేనెటీగల పరిశ్రమ నెలకొల్పి లాభాలు ఆర్జిస్తున్నారు. 2019లో గుంటూరులోని ఓ ప్రైవేటు కం పెనీ ద్వారా శిక్షణ పొందారు. 2020లో 25 పెట్టెలతో ప్రారంభించారు. ఒక్కోపెట్టెను రూ. 7,500 చొప్పున ఏలూరులో కొనుగోలు చేశారు. అక్కడి నుంచి తెచ్చి చాగలమర్రి, మైదుకూరు సమీపంలోని కంసలవనిపెంట, ప్రకాశంజిల్లా గిద్దలూరు ప్రాంతాల్లో ఏర్పా టు చేసి తేనెను సేకరిస్తున్నారు. ఒక్కో పెట్టెలో 10 ఫ్రేమ్లను ఏర్పాటు చేశారు. ఒక్కోదాంట్లో 75 వేల నుంచి వరకు తేనె టీగలుంటాయి. అనువైన ప్రదేశాలు ఎంపిక చేసుకుని అక్క డి రైతులకు పొలాలకు తేనెటీగల వల్ల కలిగే ప్రయోజనా లను వివరించి ఏర్పాటు చేస్తున్నారు. పొద్దుతిరుగుడు, మిను ము, జొన్న, మొక్కజొన్న, పెసర, నువ్వుల పంటలు అధికం గా ఉండే ప్రదేశాలను ఎంపిక చేసుకుని ఒక నిర్దిష్ట ప్రదేశం లో సంరక్షణ చర్యలు చేపడుతున్నారు. తేనెటీగ ఒక్కోటి సు మారు 10కి.మీ. పరిధిలో తిరుగుతూ పొలాల్లో మకరందా న్ని సేకరించి సాయంత్రానికి తిరిగి బాక్సులోకి చేరుకుం టుంది. ప్రతి పెట్టెలో రాణి తేనెటీగ ఒకటి ఉంటుంది. అది గుడ్లు పెట్టడం,తెట్టెను ఏర్పాటు చేయడం తేనె ఉత్పత్త వుతుంది. 35 నుంచి 45 రోజులకొకసారి తేనెను సేకరిస్తారు. పెట్టుబడిరూ.7,500 ఆదాయం రూ. 40 వేలు. రైతు అన్వర్ బాషా తేనెటీగల పెట్టె, తేనెటీగల కొనుగోలుకు రూ.7,500 ఖర్చు చేస్తు న్నారు. ప్రతిసారీ తేనెను సేకరించేందుకు ప్రతి పెట్టెకు కూలీలకు మరో రూ.700 ఖర్చు చేస్తున్నా రు. పెట్టె నుంచి 4 కిలోల తేనెను సేకరిస్తున్నారు. 25 పెట్టెలకు 100 కిలోల తేనెను సేకరిస్తున్నారు. 25 బాక్సు లకు రూ.2 లక్షల పెట్టుబడి పెడితే రూ.10 లక్షల దిగుబడి వస్తుంది. ఖర్చులన్నీపోనూ రైతుకు రూ.5 లక్షలు వస్తోంది. ఇలా 2020లో 25 పెట్టెలతో ప్రారంభించి ప్రస్తుతం 75 పెట్టెలతో పరిశ్రమ నడిపిస్తున్నారు.

అంతర్జాలం వేదికగా అమ్మకాలు

ఆన్వర్ సాంకేతికత(అంతర్జాలం)ను తన వ్యాపారానికి వేదిక గా మార్చుకున్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇతర ఆన్లైన్ల ద్వారా వినియోగదారులకు కిలో తేనె రూ.470కు విక్రయిస్తున్నారు. అంతర్జాలంలో బుక్ చేసుకున్న వారికి కొరియర్ ద్వారా సర ఫరా చేస్తున్నారు. చాగలమర్రి నుంచి కర్నూలు, కడప, నం ద్యాల, హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలకు సరపరా చేస్తూ లాభాలు సాదిస్తున్నారు.

విద్యుత్ పొదుపుపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో విద్యుత్ పొదుపుపై విద్యార్థు లకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి విద్యుత్ శాఖ ఏఈ ప్రసన్నాంజనేయులు ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. అన్ని రంగాల అభివృద్ధికి విద్యుత్ శక్తి కీలకమని,విద్యుత్ లేని సమాజాన్ని ఊహించలేమ న్నారు. భవిష్యత్ తరాల బాగుకోసం ఇంధన పొదుపు అవసరమన్నారు. క్రూడ్ ఆయిల్, బొగ్గు తదితర శిలాజాలు రోజురోజుకు తరిగిపోతున్నాయని ప్రతిఒక్కరూ పొదుపును పాటించి వాటిని కాపాడు కోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు



విశాలాంధ్ర -అవుకు: మండల కేంద్రమైన అవుకులో అయ్యప్ప, శివ స్వాములకు మెట్టుపల్లి దారిలోని కొండమీద వెలిసిన అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం భిక్షను ఏర్పాటు చేశారు. పట్టణంలోని మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో దాదాపు 100 మంది స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురు స్వాములు టైలర్ సుబ్బయ్య, వెంకటరమణ నాయక్ లు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణు సూపర్ మార్కెట్ అధినేత విష్ణువర్ధన్, డాక్టర్ యమునా, మేడం రవిశంకర్, అయ్యప్ప మరియు శివ స్వాములు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడిగా మద్దయ్య

విశాలాంధ్ర -అవుకు: అవుకులోని శ్రీరాధాకృష్ణ గొ ర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షు డిగామాయలూరి మద్దయ్య ఎన్నికైనట్లు పశు వైద్యా ధికారి డాక్టర్ భారతి దేవి తెలిపారు. పట్టణంలోని రైతు భరోసా కేంద్రం-1లో కొలిమిగుండ్ల పశు వైద్యాధికారి పద్మావతి ఎన్నికల అధికారిగా వ్యవహ రించిన ఈఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ప శు వైద్యాధికారి డా.భారతీదేవి ఆధ్వర్యంలో శ్రీ రా ధాకృష్ణ గొర్రెల పెంపకం దారుల సహకార సం ఘం సభ్యులు ఉదయం 10 గంటలకు నిర్వహిం చిన ఎన్నికల్లో పాల్గొన్నారు. సంఘం సభ్యులు 115 మంది ఉండగా వీరిలో 13 మంది మరణిం చారు. 72 మంది సభ్యులు హాజరయ్యారు 19 మంది గైరు హాజరయ్యారు. 16 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా వీరిలో రెండు వర్గాలుగా విభ జింపబడినారు. లింగాల నడిపి మద్దయ్య మరియు మహేష్ యాదవ్ ఒక వర్గం కాగా, మాయలూరి మద్దయ్య మరియు ఎర్రప్ప గారి మద్దిలేటిలు మరో వర్గం గా ఎన్నికల్లో పోటీ చేశారు. ఈఎన్నికల్లో మాయలూరు మద్దయ్యకు 37 ఓట్లు రాగా ప్రత్యర్థి లింగాల నడిపి మద్దయ్యకు 33 ఓట్లు వచ్చాయి. మాయలూరి మద్దయ్య 4 ఓట్ల తేడాతో గెలుపొంది అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీగా ఎర్రప్ప గారి మద్దిలేటి, డైరెక్టర్లుగా మేకల శ్రీని వా సులు, ఆదిమద్దిలేటి స్వామి, గోవంతుల చంద్ర శేఖర్, యనమల సురేంద్ర కుమార్, ఘన మద్ది లేటిలు ఎన్నికయ్యారు. గెలుపొందిన వారికి ఎన్ని కల అధికారి పద్మావతి డిక్లరేషన్ను అందించారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశా రు. ఏది ఏమైనా ఎన్నికల ప్రశాంతంగా ముగి యడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, యనమల ప్రసాద్, మనోహర్, డాక్టర్ తస్లీమ్, రాజేష్ ,చరణ్, అనిల్, నీలకంఠం, గోపాలమిత్రాలు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నందికొట్కూరు : ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తూ..

ఉయ్యాలవాడలో : ఏపీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

విశాలాంధ్ర- నందికొట్కూరు : ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెం ట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు స్వాములు, శ్రీనివాసులు, మునిస్వామిలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యలయంలో ఎంపీడీవో శోభారాణికి వినతిపత్రాన్ని అందిం చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పని దినాల విధానం రద్దు చేసి ఫీల్డసిస్టెంట్‌లకు కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయా లన్నారు. పనిదినాల లక్ష్యం విధానం రద్దుచేసి ఫీల్డ్ అసిస్టెంట్లకు అందరికి ఉద్యోగ భద్రత, అర్హత, అనుభవం కలిగిన వారందరికి పదో న్నతులు కల్పించి మున్సిపాలిటి పరిధిలో విలినమైన గ్రామపంచాయితీలలో యధావిధిగా ఉపాధిహామీ అమలు చేయాలన్నారు.

ఉయ్యాలవాడ: ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రభు త్వం ఉద్యోగ భద్రత కల్పించాలంటూ గురు వారం ఏపీవో రవిప్రకాష్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈసందర్భంగా రవి, ఓబులేసు, ప్రసాద్ రెడ్డి, నారాయణ, నాగేంద్ర ప్రసాద్‌లు మాట్లాడు తూ మాన్ డేస్ విధానం రద్దుచేసి కనీస వేతనం రూ. 25 వేలు అమలు చేయాలన్నారు. అర్హత, అనుభవం కలిగిన వారందరికి పదోన్నతులు కల్పించాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 15, డిసెంబర్ 2023

కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలి

విశాలాంధ్రబ్యూరో– కర్నూలు : రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతులు వేసి పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతే సాయం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు జిల్లాగా ప్రకటించి చేతులు దులుపుకుంది తప్ప సహాయక చర్యలు చేపట్టకపోవడానికి నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈధర్నా కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షత వహించారు. ఈధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్యలు మాట్లాడుతూ జిల్లా రాష్ట్రంలోనే అత్యంత కరువు జిల్లాగా పేరుగాంచిందని జిల్లాలో పశ్చిమ ప్రాంతాలైన ఆదోని, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాలు కరువు కాటకాలకు నిలయంగా మారాయని కరువు విలయతాండవం చేస్తుందన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రజలకు కనీసం తాగినందుకు నీరు కూడా దొర కక ప్రజలు అలమటిస్తున్నారని, 2023 ఖరీఫ్ సీజన్‌లో వేసిన ప్రధానపంటలైన పత్తి, వేరుశనగ, కంది,ఆముదం, సజ్జలు, కొర్ర మిర్చి, ఉల్లి, తదితర పంటలు సాగుచేసి పంటలు సాగు చేశారన్నారు. సాగు సమయంలో సేద్యం ఖర్చులకి ఎరువుల కొనుగోలుకి రైతులు బ్యాంకులో, ప్రవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర రుణాలు రుణాలు తీసుకొని పెట్టుబడిపెట్టి పంట చేతికి వస్తుందని ఎంతోఆశతో ఎదురుచూస్తున్న రైతులకి విత్తనం వేసే సమయం నుండి ప్రకృతి పగబట్టిన పద్ధతిలో వర్షాల సక్రమంగా కురవకపోవడంతో పంటలు ఎండిపోయి రైతుల తీవ్రనష్టపోవడం దిక్కుతోచనిస్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక అనేకమంది రైతులు అప్పులబాధ తాళలేక ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన తప్ప కరువు మండలాల్లో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే జిల్లాలో 60 వేల కుటుంబాలు పైగా సుదూర ప్రాంతాలకు వలసలకు పోయి దుర్భర జీవితాలు గడుపుతున్నారని తక్షణమే జిల్లా రైతులను ప్రజలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం రసాయనిక ఎరువులు, విత్తనాల ధరలు, వ్యవసాయ సేద్యపు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయి కరువు ప్రాంతాల్లో రైతులకు ఇవ్వవలసిన నష్ట పరిహారం ఇన్పుట్ సబ్సిడీ 15 ఏళ్ల క్రితం నిర్ణయించిన ప్రకారం ప్రధాన పంటలకు హెక్టారుకు రూ.17,000 చిరు ధాన్యాలకు రూ.8,500 ఇవ్వడం సమంజసమన్నారు. పెరిగిన వ్యవసాయ ఖర్చులకు అనుగుణంగా పత్తి, వేరుశనగ , కంది, ఆముదం కుర్ర జొన్న సదా పంటలకు రూ.40,000, ఉల్లి మిర్చి కూరగాయల పంటలకు రూ.75 వేలు ఉద్యానవన పంటలకు రూ.లక్ష పంట నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. పంట నష్టపరిహారం రెండు హెక్టార్లకు పరిమితం చేయకుండా రైతులు వేసిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధిక సంఖ్యలో నిధులు కేటాయించాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రజల వలసలు పోకుండా అన్ని గ్రామాలలో పనులు కల్పించి పని దినాలు 200 రోజులకు పెంచాలని కూలీ రూ.600లు ఇవ్వాలన్నారు. పశుగ్రాసం కూడా రాష్ట్ర ప్రభుత్వమే సప్లై చేయాలని , దీంతో పాటు తుగ్గలి, కర్నూలు గ్రామీణ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం 2024 లో ఖరీఫ్ సీజన్లో రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వం కరువు జిల్లాగా ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా చూస్తూ ఊరుకోమని ఇష్టమైతే ఎమ్మెల్యేల మినిస్టర్ లైన్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం డీఆర్వోకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎన్.రసూల్, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, ఈశ్వర్,నల్లన్న, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసులు నగర నాయకులు బాబయ్య చంటి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులు శరత్, సీపీఐ నగర నాయకులు రామచంద్ర, మహబూబ్, రామకృష్ణ హుసేన్, చాంద్బాషాలు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టంను రద్దు చేయాలి

విశాలాంధ్ర–పత్తికొండ: రాష్ట్రప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంను తక్షణమే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. కృష్ణయ్య, సీనియర్ న్యాయవాది ఏమైరాముడు, భారత న్యాయవాదులు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. సురేంద్ర కుమార్‌లు డిమాండ్ చేశారు. గురువారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట ఐ.ఏ.ఎల్. కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా ప్రజల ఆస్తులకు భద్రత లేని భూ హక్కుల చట్టం ను తెచ్చిందని,అధికార పార్టీ ఆదేశాల ప్రకారం నిర్ణయాలు చేసే రెవెన్యూ అధికారులు, ఇతర యంత్రాంగం ప్రజల ఆస్తులకు హక్కులను ఎలా నిర్ణయిస్తారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ చట్టం పూర్తిగా అధికార పార్టీకి, ధనవంతులకు అనుకూలంగా ఉందని, పేదవారికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. అక్రమంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టంను తక్షణమే రద్దు చేయాలని, ఈ చట్టంను రద్దు చేసేంత వరకు ఐ. ఏ. ఎల్. ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం. నారాయణ స్వామి, ప్రసాద్ బాబు, బాల బాష, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు,హరికృష్ణ, రాజాక్, మధు, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ హమాలి వర్కర్‌కు ఆర్థికసాయం

విశాలాంధ్ర – కర్నూలు : నంద్యాల చెక్ పోస్టులు హమాలిగా పని చేస్తున్న హరిప్రసాద్ కు గత 20 రోజుల క్రితం బండ మీద పడి కాలు విరగడం తో పనికి వెళ్లలేక ఉన్న హమాలికి ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో హమాలీలు అందరూ కలిసి 40వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని లిఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి.వెంకటేష్‌లి హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు గోకరి వెంకటేష్ సాయి కలిసి బుధవారం ఆయన ఇంటిదగ్గర అందించారు.హమాలి వర్కర్స్ కు కార్మిక సంక్షేమం చట్టం అమలు చేయాలిలేనందునే ప్రమాదవశాత్తు నష్టం జరిగిన ఆర్థికంగా ఉంటుందని అలాంటి చట్టం లేనందునే కార్మికులునేటికి అసువులు బాస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవితాలు మారడం లేదని ఏఐటీయూసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని కాపాడాలని హరిప్రసాద్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగించండి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగించాలని, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. గురువారం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మూడోరోజుకు చేరుకుంది. ఈకార్యక్రమానికి ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సీఐటీయూ సుధాకరప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన సీఐటీయూ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ ,తెలుగుదేశం నియోజకవర్గం ఇన్‌చార్జి టీజీ భరత్, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జనసేన పార్టీ నాయకురాలు రేఖ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప, సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, శ్రామిక మహిళాపురం రాష్ట్ర నాయకురాలు నిర్మలమ్మ, టీఎన్‌టీసీ నాయకులుఅశోక్, నరసింహులు, న్యూ డెమొక్రసీ నాయకుల వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, పిడిఎస్‌యూ రాష్ట్రకార్యదర్శి భాస్కర్, ఐఎఫ్‌టియు నాయకులు తిరుపాల్, వెంకటస్వామి, అల్లప్ప శిబిరాన్ని సందర్శించి అంగన్వాడీల సమ్మకు మద్దతు తెలియజేశారు. ఈ దీక్షా శిబిరం నుద్దేశించి గఫూర్ మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని సమ్మెను విరమింపచేయకుండా వారిని రెచ్చకొడుతూ బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నాడని విమర్శించారు.అంగన్వాడీలకితెలంగాణ కంటే రూ.1,000 వేతనం అధనంగా ఇస్తానని చెప్పిన హామీ నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమానికి అంగన్వాడి నాయకురాలు రుక్మిణి, సునంద,చౌడేశ్వరి,భాగ్య, కవిత, ప్రవీణమల్ల బాల దుర్గమ్మ.విజయ. నాగమణి.మల్లేశ్వరి తదితరులు నాయకత్వం వహించారు.

ఆస్పరి :అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్ల అమలుకు టీడీపీ సంపూర్ణంగా మద్దతుగా ఉంటుందని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, ఎంపీటీసీ నరసప్ప, సొసైటీ మాజీ చైర్మన్ నానేపాటి చౌదరి, మాజీ మండల కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. గురువారం స్థానిక సీడీపీవో కార్యాలయం ముందు 3వ రోజు నిరావధిక సమ్మెను అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు విజయలక్ష్మి, జ్యోతిల అధ్యక్షతన కొనసాగించారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి, రాజశేఖర్, ఉరుకుందప్ప, తెలుగు యువత నాయకులు రాజ్ కుమార్, మల్లేశప్ప, వీరేష్, సిద్దు, ఆచారిలు తెలిపారు.

పత్తికొండ: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సి.జి. రాజశేఖర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు గుడిసె నరసింహులు యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు మూడవరోజు నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలకు మద్దతుగా టీడీపీ, జనసేన పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. సిఐటియు నాయకులు కాశీ విశ్వనాథ్, గోపాల్, తెదేపా నాయకులు బిటి. గోవింద్, శ్రీనివాసులు, జనసేన నాయకులు ఎర్ర స్వామి, చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి : అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె గురువారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. అందులో భాగంగా వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద మూడో రోజు గురువారం అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి ఈదమ్మ, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాలనాయకురాలు చాందిని, వరలక్ష్మి, జయలక్ష్మి, మహేశ్వరి, షబానా, సుజాత, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఆస్పరి : నిరసన దీక్షలకు మద్దతు తెలుపుతున్న టీడీపీ నాయకులు

పత్తికొండ :సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గ ఇన్చార్జి రాజశేఖర్

వెల్దుర్తి : మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

వేలంలో అంచనాలకు మించి ఆదాయం

విశాలాంధ్ర –కర్నూలు సిటీ: స్థానిక వెంకటరమణ కాలనీ పంప్ హౌస్ షాపింగ్ కాంప్లెక్స్ షాపులకు నిర్వహించిన వేలంలో నగర పాలక సంస్థకు అంచనాలకు మించి ఆదాయం సమకూరింది. గురువారం కర్నూల్ నగర పాలక సంస్థ సమావేశ భవనంలో కమిషనర్ ఏ భార్గవతేజ ఆధ్వర్యంలో షాపులకు వేలంపాట నిర్వహించారు. షాపులకు నిర్వహించిన వేలం పాటలో పాటాదారుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ కారణంగా నగరపాలక సంస్థకు గుడ్ విల్ కింద రూ1 కోటి 29 లక్షల 30 వేల ఆదాయం వచ్చింది. సెక్యూరిటీ డిపాజిట్ కింద మరో రూ 4 లక్షల 32 వేల రూపాయలు ఆదాయం వచ్చింది. మొదటి షాపును రూ14.10లక్షలకు ఎస్ మన్సూర్ దక్కించుకోగా,2వ షాపు రూ12.30 లక్షలకు సుమంతు, 3వ షాపు రూ 13.10 లక్షలకు సామన్న 4వ షాపు రూ 13.20 లక్షలకు వెంకట సాయి గణేష్,5వ షాపు రూ 13.10 లక్షలకు జనార్ధన్ రెడ్డి, 6వ షాపు 14.50 లక్షలకు షేక్ మక్బుల్,7వ షాపు 14.50 లక్షలకు అహిర్ దేవిలాల్, 8వ షాపు 17 లక్షలకు మక్బుల్ అహ్మద్, తొమ్మిదవ షాపు 17.50 లక్షలకు మన్సూర్ దక్కించుకున్నారు.నగరపాలక సంస్థ అధికారులు ప్రతి షాప్ కు నెల అద్దె రూ12 వేల రూపాయలు నిర్ణయించారు. వేలంపాటలో అడిషనల్ కమిషనర్ పివి రామలింగేశ్వర్, రెవెన్యూ అధికారి జునీదు, సూపరింటెంట్ రాజేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వాజిద్, సాదిక్ హుస్సేన్, రాజు, సోహెల్, మన్సూర్ భాష, ఖలీల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో మిరప పంట చోరి

విశాలాంధ్ర –గోనెగండ్ల: మండల పరిధిలోని గంజిహళ్లి గ్రామంలో గత రెండు రోజులుగా వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి.గత రెండు రోజులు క్రితం తెల్లవారుజామున ఈడిగ లక్మన్న అనే రైతు పొలంలో రెండు క్వింటాళ్ల మిరప పంటను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు.పొలం యాజమాని గుర్తించి కేకలు వేయడంతో దొంగలు ఏడు బస్తాలు మిరప పంటను అక్కడే వదిలేసి పారిపోయాడు.గంజిహళ్లి గ్రామంలో పట్టపగలు అంగన్ వాడి టీచర్ సూజాత అనే మహిళ ఆరుబయట కూర్చోని వుండేది చూసి ఎవరు లేని సమయంలో ఇద్దరూ మహిళ లేడీ దొంగలు సూజాత పై దాడి చేసి ఆమె గొంతులో పుస్తల దండ, దొంగలిచ్చారు.గంజిహళ్లి గ్రామంలో వరుసగా రెండు రోజులు దొంగతనాలు జరుగడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి పోలిసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మండల ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ ఇరుముడి

విశాలాంధ్ర – చిప్పగిరి: శబరిమల అయ్యప్ప స్వామి పడిపూజతో పాటు ఇరుముడి కార్యక్రమాన్ని గురు స్వామి వీరుపాక్షి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి భోగేశ్వర స్వామి దేవాలయం నందు అయ్యప్ప స్వామి మాలదారులు 48 రోజుల పాటు ఎంతో నిష్టతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గురువారం మహా పడిపూజ తో పాటు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు గురుస్వామి వీరపాక్షి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. 48 రోజులు పాటు అయ్యప్ప మాలదారులకు, శివ స్వాముల మాలాదారులకు, భవాని మాలదారులకు అన్నదానం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తామన్నారు. ఇరుముడి కార్యక్రమానికిపెద్ద ఎత్తున హాజరై ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. అనంతరం 48 రోజులపాటు సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన గురుస్వామి విరుపాక్షి స్వామిని ఘనంగా సత్కరించారు.

కోడి వ్యర్థాల టెండర్లు రద్దు చేయాలంటూ ఎమ్మెల్యే కాటసానికి వినతి

విశాలాంధ్ర– కల్లూరు : కర్నూలు నగరంలోని చికెన్ షాప్ యజమానుల అసోసియేషన్ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు.సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి చికెన్ షాప్ యజమానుల అసోసియేషన్ కన్వీనర్ వీరేష్, కో –కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మల్లికార్జున, ఖాజా, సీపీఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, ఫ్రెష్ ఖాజా, రాజు ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉన్నారు. ఎమ్మెల్యేకి వివరిస్తూ కర్నూలు నగరంలో 15 ఏళ్లుగా చికెన్ షాపులు పెట్టుకొని జీవనం సాగిస్తున్న మాకు రైతు దగ్గర ఒక కోడి కిలో రూ.120 నుండి 150 వరకు దాకా ధర పెట్టి కొనుగోలు చేస్తాం. అందులో చాలా వరకు చనిపోతుంటాయన్నారు. ఆ నష్టాన్ని భరిస్తూ చికెన్ కొనుగోలుదారులకు తక్కువ ధరకే చికెన్ అందిస్తూ అందిస్తున్నామన్నారు. చికెన్ నుండి వచ్చిన వేస్టేజ్‌ని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు కేజీ రూ.20 నుండి 50 వరకు అమ్ముకొని చనిపోయిన కోళ్ల నష్టాన్ని భర్తీ చేసుకునే వాళ్ళు ఈ విధంగా మా జీవన ప్రమాణం కొనసాగుతున్న సందర్భంలో మున్సిపల్ అధికారులు మాతో చర్చించకుండగా మాట్లాడకుండా మేము డబ్బులు పెట్టి కొనుక్కున్న కోళ్ల నుండి వచ్చే వేస్టేజ్ ని మున్సిపల్ అధికారులు టెండర్ వేయడం ఎంతవరకు కరెక్ట్ అని తక్షణమే తమరు జోక్యం చేసుకొని టెండర్ను రద్దు చేయించాలని ఎమ్మెల్యేని కోరడం జరిగినది ఎమ్మెల్యే మాట్లాడుతూ చికెన్ చికెన్ వేస్టేజ్ పై టెండర్కు పిల్లోకముందు మా కార్పొరేటర్ల పైన చాలా రకాల ఆరోపణలు వచ్చాయి కనుక మేము మున్సిపల్ అధికారులు టెండర్ వేస్తుంటే ఏమి మాట్లాడలేదు మీరందరూ ఇంత ఇబ్బందులు గురవుతున్నారని ఇప్పుడే నా దృష్టికి వచ్చింది గనుక తక్షణమే ఈ విషయంపై కమిషనర్ గారితో మాట్లాడి మీ అందరికీ న్యాయం జరిగేటట్లు చూస్తానని చికెన్ షాప్ యజమానులకు సిపిఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో నగరంలో ఉన్న చికెన్ షాప్ యజమానులు అందరు కూడా పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం

విశాలాంధ్ర –ఆదోని రూరల్ : ఈ ఏడాది ఖరీఫ్,రబీ సీజన్లో లోటు వర్షపాతం నమోదు కావడంతో తీవ్రమైన కరువుతో దుర్భరమైన పరిస్థితిలో రైతాంగం కూరుకుపోయిందని, పరిహార అందించే రైతన్న ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలం చెందాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య ప్రభుత్వాల తీరుపై విరుచుకుపడ్డారు. గురువారం ఎన్జీవోస్ హోమ్ సమావేశ మందిరంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నరసప్ప అధ్యక్షతన తాలూకా రైతు సంఘం మహాసభను నిర్వహించారు. ఈ మహాసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ తీవ్రమైన కరువుతో వ్యవసాయ రంగానికి పెట్టిన పెట్టుబడులు దిగుబడులకురాక అప్పుల పాలయ్యి పక్క రాష్ట్రాలకు, నగరాలకు రైతులు వ్యవసాయ కూలీలు గాను,కార్మికులు గాను, అపార్ట్మెంట్ల ముందు వాచ్మెన్లుగా పనిచేస్తున్నారన్నారు. కనీసం అరకొరగా వచ్చిన దిగుడులకు గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్య వైఖరిని ప్రభుత్వం చాటుకుందన్నారు. నకిలీ విత్తనాలు , పురుగుమందులో అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టినట్టు వ్యవహరించడం వ్యవసాయ రంగానికి ప్రమాదకరమన్నారు. దేశానికి అన్నం పెట్టిన రైతే అప్పుల పాలయ్యే ఆత్మహత్యలు చేసుకుంటున్నా వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు.ఈనెల 18,19 తేదీలలో ఎమ్మిగనూరు పట్టణంలో జరిగే ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలన్నారు. అనంతరం మహాసభలో ఏపీ రైతు సంఘం తాలూకా గౌరవ అధ్యక్షుడిగా లక్ష్మి రెడ్డి, మరోసారి తాలూకా అధ్యక్ష కార్యదర్శులుగా నరసప్ప, ఎల్లప్పలతోపాటు మరికొందరితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ మండల కార్యదర్శిలు సుదర్శన్,కల్లుబావిరాజు,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బసాపురం గోపాల్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ రైతులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు పరికరాలు ఉచితంగా అందిస్తాం

విశాలాంధ్ర – హొళగుంద: మండలంలోని వికలాంగులకు నీతి ఆయోగ్ ద్వారా ఉచితంగా పరికరాలను అందిస్తామని పిఅండ్ఓ సునీత అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాల యంలో అలింకో టీం హైదరాబాద్ వారిచే నిర్వహించిన శిబిరంలో వికలాంగులకు కొల తలు, సర్టిఫికెట్లు ,దేహారుద్యాన్ని పరిశీలిం చారు.ఈ సందర్భంగా పి అండ్ ఓ సునీత మాట్లాడుతూ మానసికంగా, చెవిటి, మూగ, దేహా రుద్యాన్ని కోల్పోయిన వికలాంగులకు అంధులకు వారికి తగ్గట్టు పరికరాలను అందిస్తామన్నారు.వృద్ధులకు కూడా ట్రై సైకిల్ పంపిణీ చేస్తామన్నారు.

ఆస్పరి : దివ్యాంగుల డిజిటల్ విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగుల విద్యార్థులకు ప్రత్యేక యాప్‌లతో కూడిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరకవైకల్యంతో బాధపడుతూ తోటి పిల్లలతో సమానంగా చదువుకోలేక తల్లడిల్లే చిన్నారుల బంగారు భవిత కోసం ప్రభుత్వం డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. వినికిడి, దృష్టి లోపం ఉన్న విద్యార్థులందరూ ట్యాబ్‌లు వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను పొందుపరిచారన్నారు. సామ్ సాంగ్ కంపెనీకి చెందిన ట్యాబ్ ల విలువ రూ.28 వేలు అన్నారు. ఆస్పరికి చెందిన ముగ్గురు దివ్యంగుల విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేసినట్లు హెచ్ఎం తెలిపారు.

మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర– మంత్రాలయం: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) కర్నూలు జిల్లా 10వ మహాసభలు ఈనెల 18, 19 తేదీల్లో ఎమ్మిగనూరు పట్టణం నందు జరగనున్న సందర్భంగామహాసభలను విజయవంతం చేయాలని మంత్రాల నియోజక వర్గ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. షాబీర్‌భాష, రైతు సంఘం నాయకులు శాంతప్ప, నరసప్పల ఆధ్వర్యంలో గురువారం జీవుజాత రామపురం నుండి ప్రారంభించారు. రాంపురం, మాధవరం, చట్నీ హళ్లి, మంత్రాలయం, గ్రామాల్లో నిర్వహించడం జరిగింది.

వృద్ధులకు అన్నదానం



విశాలాంధ్ర–పత్తికొండ: పట్టణంలోని హోసూర్ రహదారిలో ఉన్న రూరల్ ట్రైబల్ డెవలప్మెంట్ సొసైటీ వృద్ధా శ్రమంలో గురువారం వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. పత్తికొండ యువ స్పందన సొసైటీ కార్యదర్శి, అడ్వకేట్ ఉప్పర నాగరాజు, నాగమణి దంపతుల కుమార్తె మిథాక్షి సాగర్ మొదటి జన్మదినం సందర్భంగా వృద్ధులతో కలిసి జన్మదిన వేడుకలు జరిపి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు దంపతులు మాట్లాడుతూ తమ కూతురు మొదటి జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ప్రస్తుతం సమాజంలో జన్మదినం పేరుతో వృధాగా ఖర్చు చేస్తున్నారని, ఆ విధంగా కాకుండా తమ వంతు బాధ్యతగా ఏ ఆసరా లేని వృద్ధుల కు చేయూతనందించాలన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమం సిబ్బంది రంగమ్మ, వృద్ధులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు అందరి బాధ్యత



విశాలాంధ్ర – కర్నూలు సిటీ: ఇంధన పొదుపు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ ఎం. ఉమాపతి చెప్పారు.ఇంధన పొదుపు జాతీయ వారోత్సవాల్లో భాగంగా గురువారం ఈ నెల 20 వర కు జరుగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఇంధన పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన గోడపత్రిక ఆయన కర్నూలు సర్కిల్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమాపతి మాట్లాడుతూవిద్యుత్ వినియోగం పై అభివృద్ధి ఆధారపడి ఉంటుందని, విద్యుత్‌ను వృథా చేయకుండా పొదుపుగా వాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ఇండ్లలో అనవసరంగా విద్యుత్‌ను ఉపయోగించ వద్దని, లైట్స్,ఫ్యాన్స్ అవసరం అయినప్పుడే వాడాలని, ఆఫీస్‌లల్లో కూడ ఉద్యోగస్తులు ఆఫీస్ నుండి ఇంటికివెళ్లే టప్పుడు లైట్స్,ఫ్యాన్స్ ఆఫ్ చేయాలని తెలిపారు. విద్యుత్ వినియోగం పెరగడంతో ప్రకృతి సహజ సిద్ధంగా లభించే బొగ్గు, నీరు ఉత్పత్తి చేయడంతో తరిగిపోతున్నాయన్నారు.ఆదా చేసి భావితరాలకు అందించేలా, సోలార్,విండ్ ద్వారా ఉత్పత్తిఅయ్యే విద్యుత్ పై దృష్టి పెట్టాలన్నారు. వారోత్సవాల లో విద్యుత్ పొదుపుపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 15, డిసెంబర్ 2023

బొడ్రాయి ఏర్పాటులో పంతాలకు పోతున్న నేతలు

విశాలాంధ్ర - కల్లూరు : రేమదూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గుడి వ్యవహారం ఆ గ్రామంలో అనేక తంటాలకు దారి తీస్తుందని ఆగ్రామానికి చెందిన ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని రేమదూరులో లచ్చుమ్మవ నూతన దేవాలయ నిర్మాణం చేపట్టారు. అయితే మొదట్లో పక్క గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి అనే కాంట్రాక్టర్ దేవాలయ నిర్మాణంకు సహకరిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ శివారులో శిథిలావ్యవస్థకు చేరుకున్న లచ్చుమ్మవ్వ దేవాలయాన్ని పునర్నిర్మానం చేసేందుకు నాయకులు పనులు చేపట్టారు. దేవాలయం బేస్ మట్టం లెవెల్ వరకు రేమదూరు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్మాణం చేపడితే మిగతా పనులు పుసులూరు గ్రామానికి చెందిన వ్యక్తి చేపట్టేందుకు ముందుకు వస్తానని తెలిపినట్లు గ్రామ ప్రజల ద్వారా తెలుస్తుంది. గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామి, కర్రెమ్మ, ఈశ్వర స్వామి దేవాలయాలకు చెందిన రెండు లక్షల 50వేల రూపాయలు గ్రామా నిమిత్తం ఉండడంతో వాటిని గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు ఏకపక్ష నిర్ణయంతో దేవాలయ బేస్మెంట్ నిర్మాణం చేపట్టేందుకు నిధులు ఖర్చు చేయడంతో గ్రామంలోని మరో వర్గం ఆ నిధుల ఖర్చుపై వ్యతిరేకించింది. దేవాలయాన్ని పూర్తిగా దాత నిర్మిస్తాడని హామీ ఇచ్చాడు అయితే గ్రామ నిమిత్తం ఉన్న నిధులు వాడేందుకు వీలు లేదని ఒకరిపై ఒకరు మాటల యుద్ధం కు దిగడంతో ఘర్షణ వాతావరణం రోజు రోజుకు తీవ్రమై. గుడిమొత్తం రేమదూరు గ్రామం ఆధ్వర్యంలోనే చందాలు వేసుకొని నిర్మించుకుందామని బహిరంగంగా ఏకపక్ష నిర్ణయాలతో నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలను మరో వర్గంవ్యతిరేకించి గ్రామంలో ఉన్న రైతులకు ఒక్కొక్క ఎకరాకు రూ.500లు పట్టి వేసుకొని దేవాలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకోవడం ఎక్కువ పొలం ఉన్న రైతులు తీవ్రంగా నష్టం పోయే పరిస్థితులు ఉన్నాయని ఇంటికింత పట్టివేయాలి తప్ప ఎకరాకింత వేయడం సరైన పద్ధతి కాదని వ్యతిరేకించారు. పట్టీల వసూల్లో కొంతమంది రైతులు మాత్రం సహకరించగా 75 శాతం మంది చందా ఇవ్వకుండా వ్యతిరేకించినట్లు విశ్వాసనీయ సమాచారం. పట్టీలు ఇవ్వలేని నేతలు దేవాలయ నిర్మాణాలపై మాట్లాడే హక్కులు లేవని గ్రామంలో ఒక వర్గం నూతన బొడ్రాయి ఏర్పాటు చేయాలని గ్రామంలో దండోరా వేయడంతో మరో వర్గం వ్యతిరేకించి బొడ్రాయి ఏర్పాటు చేయాలంటే అనేక కట్టుబాట్ల తో ముందుకు వెళ్లాలని అలా కాకుండా ఇష్టానుసారంగా ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదని వ్యతిరేకించారు. బొడ్రాయి ఏర్పాటు విషయంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రజలు, నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని ఉలిందకొండ పోలీస్ స్టేషన్ కు మంగళవారం సాయంత్రం దేవాలయ వ్యవహారం చేరుకుంది. ఆగ్రామానికి చెందిన ఇరు వర్గాలకు చెందిన ప్రజలు పెద్దఎత్తున స్టేషన్కు చేరుకొని వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈవిషయాన్ని సంబంధిత అధికారులు నాయకులు గ్రామ ప్రజలకు పలు మార్లు సర్ది చెప్పిన వ్యవహారం సర్దుమనగాక పోవడం తో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకునే పరిస్థితులు దాపరిచాయని గ్రామంలోని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యను సానుకూల పరిష్కార దిశగా ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు. ఈ విషయంపై ఎస్సై నల్లప్పను వివరణ కోరగా బొడ్రాయి ఏర్పాటు విషయంలో ఒక వర్గం పెట్టాలని మరో వర్గం వద్దని రెండు వర్గాలు స్టేషన్కు వచ్చారని వారికి అన్ని విధాల సర్ది చెప్పి శాంతియుతంగా జరుపుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర–కోడుమూరు: ఈనెల 10న కోడుమూరు పట్టణంలోని స్థానిక కోట్ల సర్కిల్ వద్ద జరిగిన బోయ రవి అనే యువకుడి హత్య కేసులో నలుగురు నిందితులను పట్టుకుని అరెస్టు చేసినట్లు సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో కోడుమూరు, గూడూరు ఎస్సైలు ఏపీ శ్రీనివాసులు,పీరయ్య లతో కలిసి ఆయన ముద్దాయిలను అరెస్టు చేసినట్లు తెలుపుతూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన జరిగిన బోయరవి హత్యపై బోయ బజారప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య నేరం 302 కింద కేసు నమోదుచేసి ఇద్దరు ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ భాష,రాముడు, వీరన్న,రమేష్, రామకృష్ణలను రెండుటీంలుగా ఏర్పాటుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు.ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం మండలంలోని ప్యాలకుర్తి క్రాస్‌రోడ్ సమీపంలో బోయ శివకృష్ణ, రాము,అశోక్ లతోపాటు ఒక మైనర్ బాలుడిని అరెస్టు చేసి పట్టుకున్నట్లు చెప్పారు.అరెస్టులో భాగంగా రెవెన్యూ సిబ్బందితో కలిసి ప్యాలకుర్తి గ్రామ పెద్దల సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు పేర్కొన్నారు. నిందితుడు తెలిపిన మేరకు గతంలో శివకృష్ణ,బోయరవిల మధ్య గతంలో చిన్న చిన్న తగాదాలు ఉండేవని,వాటిని మనసులో పెట్టుకొని 10న జరిగిన ఘర్షణలో బోయ శివకృష్ణ బోయరవిపై కత్తి తో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. ఘర్షణలో గాయపడిన బోయరవిని మిత్రులు వెంటనే కోడుమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని చెప్పారు.అప్పటికే మృతుడు రవి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని పేర్కొన్నారు. కాగా హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన ఎస్సైలు శ్రీనివాసులు, పీరయ్య లతోపాటు పోలీస్ సిబ్బందిని డిఎస్పి విజయశేఖర్ అభినందించినట్లు ఆయన తెలిపారు.హత్యకేసులో ముద్దాయిలుగా అరెస్టు అయిన వీరిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

కరువు బృందం సభ్యులను కలసిన జేసీ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాలోని ప్రభుత్వ అతిథి గృహంలో కేంద్ర కరువు బృందం సభ్యులైన నీతి అయోగ్ సీనియర్ రీసర్చ్ ఆఫీసర్ అనురాధ బట్నా, జలశక్తి మంత్రిత్వ శాఖ తాగునీరు, పారిశుధ్య విభాగం అసిస్టెంట్ అడ్వైజర్ సంతోష్, డిపార్ట్మెంట్ ఆఫ్‌ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అండర్ సెక్రెటరీ సంగీత్ కుమార్ లను మర్యాదపూర్వకంగా జిల్లా ఇంఛార్జి కలెక్టరు టి. రాహూల్ కుమార్ రెడ్డి కలిశారు. ఈసందర్బంగా జిల్లాలో ఏర్పడ్డ కరువుపై వారితో చర్చించారు.

గాడి తప్పిన వైసీపీ పాలన

విశాలాంధ్ర –చాగలమర్రి : రాష్ట్రంలో వైసీపీ పాలన గాడి తప్పిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష ఆరోపించారు. గురువారం స్థానిక గుంత పాలెం కాలనీలోని 229వ బూతులొ మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకుబాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలోని ప్రతిఇంటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల పెరుగుదల, డీజిల్, పెట్రోల్, విద్యుత్ చార్జీల పెంపు చివరికి చెత్తపై కూడా పన్నులు విధిస్తూ ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మదార్ సాహెబ్, జింక చిన్న మదార్‌వల్లి, పెద్ద మహమ్మద్, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా అజీమ్, ప్రచార కార్యదర్శి ముల్లా గఫార్, ప్రధాన కార్యదర్శి హనీఫ్, రియాజ్, ఖాజా రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ రహదారి నియమాలు పాటించాలి

విశాలాంధ్ర- నందికొట్కూరు : స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం పట్టణంలోని పటేల్ సెంటర్‌లో సేఫ్ ఆన్ రోడ్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పట్టణ సీఐ ప్రకాష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కల్పించారు. ఇలాంటి అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేస్తున్న శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దివ్య మాట్లాడుతూ ప్రతి నెలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఒక అవేర్నెస్ ప్రోగ్రాంను చేస్తూ విద్యార్థులతో సమాజం పట్ల అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్, డీన్ ఉమామహేశ్వర రావు, ఏవో గోపాల్ రెడ్డి, ఆర్ఐ చౌదరి, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రీడా పోటీలకు విద్యార్థి ఎంపిక



విశాలాంధ్ర - బనగానపల్లె: సౌత్‌జోన్ వాలీబాల్ పోటీలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల తృతీయ సంవత్సరం చదువుతున్న ఎస్ మహబూబ్‌బాషా సౌత్ జోన్ వాలీబాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ అధ్యాపకురాలు వి.విజయకుమారి తెలిపారు. గురువారంవ్యాయామ అధ్యాపకురాలు విజయకుమారి పాత్రికేయులతో మాట్లాడుతూ సౌత్ జోన్ క్రీడలకు ఎంపికైన విద్యార్థి ఈనెల 18వ తేదీ కర్నూలు నందు శిక్షణ శిబిరంలో పాల్గొంటారన్నారు. కర్ణాటక రాష్ట్రం బెళగం లోని విశ్వేశ్వరయ టెక్నాలజీ యూనివర్సిటీలో 22 నుండి 25 వరకు జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపాల్ డా. ఐ.స్వర్ణలతాదేవి , అధ్యాపకులు అభినందించారు.

సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు రైతులతో సమావేశం



విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండలంలోని పెద్దవెంతుర్ల గ్రామ పరిధిలో హీరో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుకై రైతులతో సమావేశం నిర్వహించారు. గ్రామ సచివాలయం నందు సోలార్‌ల్యాండ్ అధికారి దేవ రాజు సోలార్ ఏర్పాటు పై రైతులు, గ్రామ నాయకులతో చర్చించారు. గ్రామ పరిధిలోని దాదాపు 1000 ఎకరాల్లో హీరో కంపెనీ సోలార్ ప్రాజెక్ట్ ను చేపడుతున్నదని తెలిపారు. ల్యాండ్ లీజు ద్వారా రైతుల నుండి భూమిని సేకరిస్తామని, ప్రతి రెండేళ్లకు ఒకసారి ఐదు శాతం ధర పెంచుతూ రైతులకు చెల్లిస్తామని, 30ఏళ్ల వరకు లీజు అగ్రిమెంట్ ఉంటుందని కంపెనీ అధికారి తెలిపారు. అసైన్మెంట్ ల్యాండ్, రైతుల భూమికైనా ఒకే లీజు ధర చెల్లిస్తామని తెలిపారు. సమావేశంలో గ్రామ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలం



విశాలాంధ్ర –ఆదోని రూరల్ : ఈ ఏడాది ఖరీఫ్,రబీ సీజన్లో లోటు వర్షపాతం నమోదు కావడంతో తీవ్రమైన కరువుతో దుర్భరమైన పరిస్థితిలో రైతాంగం కూరుకుపోయిందని, పరిహారమందించే రైతన్న ఆదు కోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో విఫలం చెందాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య ప్రభుత్వాల తీరుపై విరుచుకుపడ్డారు. గురువారం ఎన్జీవోస్ హోమ్ సమావేశ మందిరంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నరసప్ప అధ్యక్షతన తాలూకా రైతు సంఘం మహాసభను నిర్వహించారు.

పసుపు మయంగా మారిన గుండంపాడు

మాజీ మంత్రి సమక్షంలో సర్పంచ్ వార్డు మెంబర్లు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని గుండంపాడు గ్రామం పసుపు భయంగా మారింది. దారి పొడవునా తెలుగుదేశం మరియు జనసేన పార్టీల జెండాలు రెపరెపలాడాయి. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో మండల టీడీపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్వర్యంలో సర్పంచ్ ఎస్ మౌనిక రెడ్డి గ్రామ నాయకుడు ఎస్ పుల్లా రెడ్డి, వార్డు మెంబర్లు మరియు 100 మంది కార్యకర్తలతో కలిసి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మొదట గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కు భూమ జగత్ విఖ్యాత రెడ్డికి భార్గవ రామ్ నాయుడుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచ్ మౌనిక రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. గ్రామ ఎంట్రెన్స్ నుండి తెలుగుదేశం పార్టీ ఓపెన్ టాప్ ప్రచార రథం పై అఖిల ప్రియ రోడ్డుషో నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ చేరికల అనంతరం గ్రామంలో బాబు సూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన నాయకులు సైతం తెలుగుదేశం పార్టీని బలపరుస్తున్నారని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు చెప్పినట్లు ఆమె పేర్కొన్నారు. గుండంపాడు గ్రామంలో పార్టీ శ్రేణులు భూమా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలకడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపి నట్లు అయ్యింది. బాబు సూరీటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ కు భార్గవ రామ్ నాయుడుకు భూమ జగతత్ విఖ్యాత రెడ్డికి బంతిపూల వర్షంతో ఘన స్వాగతం పలికి కాలనీలలోకి ఆహ్వానించడం గమనార్హం. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చెన్నారెడ్డి గారి జనార్దన్ రెడ్డి,సర్పంచ్ భూమా వేణుగోపాల్ రెడ్డి గుండంపాడు గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల సేవలు యధాతధంగా కొనసాగాలి

విశాలాంధ్ర - నంద్యాల: అంగన్వాడీల నిరవధిక సమ్మె సందర్భంగా చంటి పిల్లలు, గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఇంఛార్జి జిల్లా కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగన్వాడి కార్యకర్తల ప్రత్యామ్నాయ సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు, ఆయాలు నిరవధిక సమ్మెలో పాల్గొని ధర్నా చేస్తున్న సందర్భంగా అంగన్వాడి సెంటర్లు మూతపడకుండ చంటి పిల్లలు, గర్భిణీలకు అంగన్వాడీ కార్యకర్తల సేవలు అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఎంపీడీవోలు, ఐసిడిఎస్ సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఏపీఎంలు, డిప్యూటీ సీఈవో, డిఆర్డిఏ పిడి, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బందికి సంబంధిత అంగన్వాడి సెంటర్లను అనుసంధానం చేసి అంగన్వాడి సెంటర్ల మనుగడకు ఎలాంటి అంతరాయం కలుగకుండా, అంగన్వాడి సేవలు యధాతథంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదేశించారు. జిల్లాలో మెయిన్ అంగన్వాడీ సెంటర్లు 1620, మినీ అంగన్వాడీ సెంటర్లు 43 మొత్తం కలిపి 1663 అంగన్వాడీ సెంటర్లు పనిచేస్తున్నాయని, ఈ సెంటర్లద్వారా చంటి పిల్లలకు పంపిణీ చేసే పౌష్టికాహారం, పాలు, గుడ్లు, బాలామృతం, గర్భవతులకు, బాలింతలకు పంపిణీచేసే బియ్యం, బ్యాల్లు, నూనె, వైయస్సార్ కిట్టు, పాలు, గుడ్లు మొదలగు వాటిని లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అందుకు పక్కగా ప్రణాళిక తయారు చేసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వున్నటువంటి అంగన్వాడీ సెంటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో లాగానే నడిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

రీ సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

గోదాముల నిర్మాణంలో కర్నూలు జిల్లా అగ్రగామి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : రాష్ట్రంలో మూడో దశ రీ సర్వే కు సంబంధించి గ్రౌండ్ ట్రూత్, గ్రౌండ్ వాల్యుయేషన్ త్వరగా పూర్తి చేయాలని, ఫైనల్ ఆర్ ఓఆర్ సిద్ధం చేయాలని , స్టోన్ ప్లాంటేషన్లు కూడా వెంటనే పూర్తి చేసే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి ఆదేశించారు..గురువారం ఉదయం విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ ల తో వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మరియు జిల్లా అధికారులు మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ సమావేశంలో పాల్గొన్నారు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనులు నిమిత్తం ఇవ్వవలసిన భూములు అవార్డు పాస్ అయిన వెంటనే వారికి అప్పజెప్పాలని ఆదేశించినారు.
ప్రభుత్వ గోదాముల నిర్మాణాలలో రాష్ట్రంలో కర్నూలు , పల్నాడు , నంద్యాల , అనంతపురం జిల్లా లు ముందు వరుసలో ఉన్నాయని అభినందించారు. ఈ విధంగా మిగతా జిల్లాలు కూడా చొరవ తీసుకోవాలని ఆదేశించినారు. 150 జన ఔషధీ కేంద్రాల ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.లి
గతవారం మాచంగ్ తుఫాను వల్ల నష్టపోయిన పంటల వివరాలు పూర్తిగా సేకరించాలని, నష్టపోయిన రైతులకు వెంటనే ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని కొనే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.
జగనన్న పాల వెల్లువ స్కీమ్ కొరకు డిసిసిబి ద్వారా ఆధార్ కార్డు , మొబైల్ సౌకర్యం వినియోగించుకుని కేవలం అరగంటలో లోన్ ఇప్పించే చర్యలు త్వరలో చేపట్టనున్నట్లు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. ఈ మొబైల్ యాప్ ద్వారా పాడి పరిశ్రమకు విరివిగా లోన్లు ఇప్పించి పాల ఉత్పత్తి అభివృద్ధి కి కలెక్టర్లు కృషిచేయాలని ఆదేశించారు.
ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (ప్రధానమంత్రి జన్ మాన్) పథకం ద్వారా ఆదివాసీలకు ఇల్లు నిర్మించు కార్యక్రమము అమలు అయ్యేలా చూడాలన్నారు.
ప్రస్తుతము రెండవ దశ లో ఉన్న 4.18 లక్షల గృహాల ఇళ్లు ఫిబ్రవరి మొదటి వారానికి పూర్తి కావాలని , ఈ విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పూర్తి బాధ్యత వహించి ఇళ్ళ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించడం లో దేశంలో ఆంధ్రప్రదేశ్ 5వ స్థానంలో ఉన్నదని , ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను అవసరమైన ప్రజలకు అందించే చర్యలు చేపట్టాలని తెలియజేశారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న వైయస్సార్ హెల్త్ క్లినిక్ , రైతు భరోసా కేంద్రాలు , గ్రామ సచివాలయ భవనాలు వెంటనే సంబంధించిన శాఖలకు అప్పజెప్పే చర్యలు చేపట్టాలని ఆదేశించినారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య , డిఆర్ఓ మధుసూదన్ రావు , జిల్లా పరిషత్ సీఈవో , ఎస్ ఈ పంచాయతీరాజ్ , ఎస్ ఈ ఆర్ డ బ్ల్యూ ఎస్ , జిల్లా వ్యవసాయ అధికారి , జిల్లా పశుసంవర్ధక అధికారి , ఉద్యాన శాఖ అధికారి ,సర్వే అధికారులు , హౌసింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి శూన్యం - బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డా. బైరెడ్డి శబరి

విశాలాంధ్ర - నంద్యాల: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి శూన్యమని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట నంద్యాల అసెంబ్లీ బిజెపి నూతన కార్యాలయాన్ని గురువారం నంద్యాల అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అభిరుచి మధు, జిల్లా ఇంఛార్జి రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి రిబ్బన్ కట్ చేసి కార్యకర్తల చప్పట్ల మధ్య ఘనంగా ప్రారంభించారు. జిల్లా అధ్యక్షురాలి రాకతో ఊరేగింపుగా పార్టీ కార్యాలయం వరకు డప్పులు, తప్పెట్లు, పూలవర్షంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృధి శూన్యమని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలకు ఊతకాయలిచ్చి తాటికాయలు లాగేసుకున్న చందంగా మారిందన్నారు. రాష్ట్రంలో రైతులు, యువత, మహిళలు, బిసి,ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం చేయలేని ప్రభుత్వమని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని యువతకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో 10 వేల మందికి ఉద్యోగాలిచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. జిల్లాల్లో ఆరు మండలాలు కరవు ప్రాంతాలుగా గుర్తించారని, మండలాల్లో వున్న ప్రజలు కుటుంబ పోషణకు పక్క రాష్ట్రాలకు వలసపోతున్నారన్నారు. చదువు లేకపోయినా డబ్బున్నవారికి ఎంపి, ఎమ్మెల్యే, మినిస్టర్, సలహాదారులు వైసిపి పార్టీలో వున్నారని ఆరోపించారు. నంద్యాలలో నేతలు 100 కోట్లు పెట్టీ గెలిచి 200 కోట్లు తినడం తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా పార్టీ నియమించింది,వచ్చే ఎన్నికల్లో బిజెపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బూత్ కమిటీలను బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటాలు, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకొని వెళతానని అన్నారు.ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో కశెట్టీ కృష్ణమూర్తి, చంద్రశేఖర్, మేడా మురళీధర్, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, తూము శివారెడ్డి, నిమ్మకాయల సుధాకర్, బ్రహ్మం, ముక్తియర్ బాషా, రాధాకృష్ణ, లక్ష్మి కాంతారెడ్డి, ఉపేంద్రనాథరెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీలక్ష్మి, స్వాతి, చెన్నమ్మ,జ్యోతి, హసీనా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఆపార్టీ యువ నాయకులు భూమాజగత్ విఖ్యాత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని కొత్త మసీదు వీధి, బృందావనం కాలనీలలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన ప్రజలతో మాట్లాడారు. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి మంచి భవిష్యత్తు ఉండేలా తెదేపా జనసేన ఉమ్మడి మేనిఫెస్టో తో తయారు చేయడం జరిగిందన్నారు. యువతకు ఉపాధి, రైతుకు భరోసా అన్ని వర్గాలకు సంక్షేమం తెదేపా తోనే సాధ్యమన్నారు. నవరత్నాలపథకాలు అందరికీ అందలేదని కొందరికే అందాయని ఆయనఆరోపించారు. టీడీపీ- జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రజల మద్దతు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హుస్సేన్‌భాష, మాజీ జెడ్పిటిసి చాంద్ బాష, నాయకులు నన్నే బాయ్ గారి జిలాన్, చిన్న కందుకూరు మాధవరెడ్డి, నాగాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర –కల్లూరు : బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 37 వ వార్డ్ రాముల ఆలయం నందు కాలని లలో ఇంటింటి ప్రచారంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించి,కాలని లో ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించిపాణ్యం మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలను ప్రజలకు వివరించారు.2024 ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని ఆమె తెలిపారు. నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు కె.పార్వతమ్మ,37వ వార్డ్ ఇంచార్జి కృష్ణ వెనమ్మ,కల్ల,వార్డ్ క్లస్టర్‌ఇంచార్జి జనార్దన్ ఆచారి,అడ్వకేట్ నాగ ముని,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్‌గౌడ్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర –బనగానపల్లె: నియోజకవర్గ కేంద్రమైన బనగానపల్లెలోని నాలుగో సచివాలయ పరిధిలోని కొండపేటలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కాలనీలోని సమస్యలను ప్రజలతో స్వయంగా తెలుసుకుంటూ గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ ఖైర్, మండల అభివృద్ధి అధికారి శివరామయ్య, జడ్పిటిసి సుబ్బ లక్ష్మమ్మ, దీవెనమ్మ, సర్పంచ్ ఎల్లమ్మ శ్రీనివాసులు, ఖలీల్, పీఆర్. ఏఈ మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో సత్తాచాటిన విద్యార్థులు

విశాలాంధ్ర - నంద్యాల: గుంటూరు నగరం నంబూరు నందు నిర్వహించిన వివిఐటి బాలోత్సవ్ -2023 కాంపిటీషన్ నందు శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నేషనల్ లెవెల్ నందు ఏకంగా 41 బహుమతులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్‌పి.షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ బాలోత్సవ్ కాంపిటీషన్ నందు జాతీయస్థాయిలో 60 విభాగాల్లో 605 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా, రాయలసీమలో అత్యధిక బహుమతులు సాధించిన ఒకే ఒక్క పాఠశాల గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని పేర్కొన్నారు. అతిథులుగా విచ్చేసిన వివిఐటి బాలోత్సవ్ చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ఆంధ్రప్రదేశ్ తెలుగు భాషా సంఘం అధ్యక్షులు విజయ్ బాబు ప్రశంసించడం విద్యార్థుల విజయాలకు తార్కానమని డైరెక్టర్ తెలిపారు. విద్యార్థుల విజయాలకు కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

న్యాయవాదులు రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర –కర్నూలు లీగల్ : కర్నూలు బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గురువారానికి నాలుగు రోజుకు చేరుకున్నాయి . దీక్షలో కూర్చున్న న్యాయవాదులు మధుబాబు, కృష్ణయ్య, రాజేష్, జగదీష్ బాబు, దేవేందర్ రెడ్డి, నిరాదీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షకు ముఖ్యఅతిథిగా కర్నూలు టీడీపీ ఇన్చార్జి టిజి భరత్,సిపిఎం నాయకులు గఫూర్ సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 512 జీవోను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయవాదులు చేస్తున్న పోరాటాలకు ఎల్లవేళలా మేము సంఘీభంగా ఉంటూ వారికి మద్దతు ఉంటామని తెలిపారు. న్యాయవాదులు చేస్తున్న గుంత మాకోరిక కాదని రైతులు నష్టపోకుండా వారి కోసం న్యాయ వాదులు చేస్తున్న పోరాటానికి సంఘీభవంగా వారికి మద్దతుగా ఉంటూ భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు అండదండగా ఉంటామన్నారు. ప్రజా కుల రైతు రాజకీయ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. జీవో నెంబర్ 512 రద్దు అయ్యేంతవరకు పోరాటాలు న్యాయవాదులకు మద్దతుగా ఉంటూ ముందుకు వెళ్తామన్నారు. బార్ అసోసియేషన్ అత్యవసర జనరల్ బాడీ సమావేశం శుక్రవారం 11 గంటలకు నిర్వహిస్తామని వారు అసోసియేషన్ అధ్యక్షులు నాగ భూషణం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం వి చక్రపాణి తెలిపారు.